
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 జనవరి 2024





'వైఎస్ఆర్ ఆసరా' నిధులు జమ

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్ఆర్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిఎం ఉరవకొండ నుంచివైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత నిధులను పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నగర మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ డి ఎ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, పొదుపు మహిళలు పాల్గొన్నారు. జిల్లాలో నాఉలగో విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.



చెక్కు విడుదల చేస్తున్న మంత్రి కాకాణి

అంగన్‌వాడీల పోరాటం

ప్రజా ఉద్యమాలకు దిక్సూచి

సమ్మె విజయవంతంపై కార్మిక, ప్రజా సంఘాలు హర్షం



నెల్లూరులో అంగన్‌వాడీనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు



కందుకూరులో అంగన్‌వాడీల శిబిరంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య

ప్రజాశక్తి -నెల్లూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ 42 రోజుల పాటు ప్రభుత్వంతో పోరాటం చేసి విజయం సాధించారని, ప్రజా ఉద్యమాలకు అంగన్‌వాడీలు దారి చూపించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ పాదయాత్రలు, అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయాల్లో అంగన్‌వాడీలకు చేసిన హామీలను అమలు చేయాలంటూ అంగన్‌వాడీలు చేసిన అవిశ్రాంతి పోరాటానికి తగిన న్యాయం జరిగిందన్నారు. సమ్మె ప్రారం భమైన తొలి నాటి నుండే ప్రభుత్వం వైపు నుంచి అనేక రకాల బెదిరింపులు వచ్చాయి. సెంటర్ల తాళాలు పగులు కొట్టించారు. సెంటర్లన్నీ ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని ప్రకటించినా, మేము అధికారంలోకి వచ్చాక 4,500/- వేతనం పెంచా మని అబద్ధపు ప్రచారాలు చేసినా, అంగన్వాడీలపై అధికార పార్టీ నాయకులు సూటిపోటి మాటలతో మానసికంగా వేధింపులకు పాల్పడినా, తెలిసి తెలియని ప్రతి అజ్ఞాని అంగన్‌వాడీలపై నోరు పారేసుకున్నా అంగన్‌వాడీలు పట్టుదలతో, రాజకీ యాలకు అతీతంగా , శాంతియుతంగా ప్రభుత్వం పై చేసిన పోరాటానికి ప్రజల మన్ననలను చూరగొడంతోపాటు వారి నుంచి సంపూర్ణ మద్దతు లభించిందన్నారు. చట్టాన్ని అమలు చేయాలని , వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన హామీలు అమలు చేయాలని అనివార్యమైన పరిస్థితుల్లో అంగన్ వాడీలు ఆందోళన బాటపట్టి ఎట్టికేలకు విజయం సాధించారన్నారు. అంగన్‌వాడీలకు చెందిన 11 డిమాండ్లను సాధించుకోవడం అనేది సంతోషించ దగ్గ విషయమన్నారు. ప్రజా ఉద్యమాలకు అంగన్‌వాడీలు 42 రోజుల పాటు చేసిన పోరాటం ఒక దిశా నిర్దేశం చేశారన్నారు. కనీసవేతనం అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు, గ్రాడ్యూటి అమలు వంటివి, ప్రక్క రాష్ట్రాలల్లో అంగన్‌వాడీలకు అమలు చేస్తున్న చట్టాలు, కోర్టులు వెలువరిచిన తీర్పు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాన్ని పోలీసుల సహాయంతో అణిచివేయాలని ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేసిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం, ఎస్మా చట్టాన్ని అమలు చేయడం, టర్మినేషన్ చేస్తున్నట్లు ఉత్తర్వ్యాలు విడుదల చేయడం వంటి దుశ్చర్యలకు ఈ ప్రభుత్వం పాల్పడిందన్నారు. ఛలో విజయవాడ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొని తమకు చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఒక కోటి ఇరువై లక్షల సంతకాలను సేకరించి అందజేయడం జరిగిందన్నారు. మంత్రి వర్గం అంగన్‌వాడీ యూనియన్ నాయకులతో భేటీ అయి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారన్నారు. అందుకు సంబంధించిన మినిట్స్‌బుక్‌లో రాసుకోని సంతకాలు చేశారన్నారు. ఇక వేతనాలకు సంబంధించి మరో రెండు మూడు రోజుల్లో ఎంత మేరకు వేతనాలు పెంచుతున్నది ప్రకటిస్తారన్నారు. దానిని జూన్, జులై నెలల నుంచి ఏ ప్రభుత్వం అయితే అధికారంలో ఉంటుందో ఆ ప్రభుత్వం చేత అమలు చేస్తారన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటానికిసంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలకు, ట్రేడ్ యూనియన్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం అంగన్వాడీలు, కార్మిక సంఘాల నేతలు, ప్రజా సంఘాల నేతలు స్వీట్లు పంచుకుని విజయోత్స వాలు జరుపుకొని 43వ రోజు సమ్మెను విరమిం చారు. ముందుగా అంగన్‌వాడీలు అందరూ తమ సెంటర్లకు వెళ్లి స్కూల్స్ తెరిచి జాయినింగ్ రిపోర్టు అందజేసి, కలెక్టర్ ఆఫీస్ సెంటర్ కు చేరుకున్నారు. అనంతరం విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య,సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్ ,సిఐటియు నాయకులు మూలం ప్రసాద్,ఆర్. శ్రీని వాసులు, పి వేణు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై సుజాతమ్మ షేక్ రెహానా బేగం, అంగన్వాడి యూనియన్ నాయకులు రజిని, సంపూర్ణమ్మ ,రత్నమ్మ మల్లమ్మ రమాదేవి ,కల్పన ,ఉష, వెంకట కుమారి, శాంతమ్మ ఉన్నారు.

గుడ్లూరు : తమ న్యాయమైన హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అభినదనీయులని గుడ్లూరు మండల సిఐటియు కార్యదర్శి కె వెంకయ్య, అధ్యక్షురాలు ఎస్కే పద్మజ పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో అంగన్‌వాడీల పోరాటం - సవాళ్లు పై సమీక్ష నిర్వహించారు. చివరికి విజయ సాధించడం పట్ల మాజీ అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు కే రమాదేవి సంతోషం వ్యక్తం చేశారు.

కందుకూరు : అంగన్‌వాడీల సమ్మె విజయవంతమైన సందర్భంగా అంగన్‌వాడీల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రాజెక్టు అధ్యక్షులు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీలు ఎలాగైతే ఐక్యంగా సమ్మెను చేశారో అలాగే ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి ఎస్కె రహమతున్నీసా, ప్రాజెక్ట్ కమిటీ నాయకుల ఎస్ సరస్వతి , సంపూర్ణ ,రాధా , జరీనా , కేశవ కుమారి, ఎస్ కె శంషాద్, అనురాధ పాల్గొన్నారు. సిపిఎం సీనియర్ నాయకులుముప్పరాజు కోటయ్య , సిఐటియు నాయకులు ఎస్ఏ గౌస్ , జీవి బి కుమార్ ఈ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. యుటిఎఫ్ఆఫీసు నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శన జరిగింది. యుటిఎఫ్ మురళికృష్ణ, ఏఐటియూసీ నాయకులు ఆనందమోహన్, సిపిఐ నాయకులు సురేష్, సిఐటియు నాయకులు డి రామ్మూర్తి ,టి వెంకట్రావు ,ఎస్ పవన్ కుమార్, మహిళా సంఘం ఎం పద్మ పాల్గొన్నారు. శిబిరంలో కేకు కోసి అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా ప్రాజెక్టు కార్యదర్శి రామతున్నిసా మాట్లాడారు.

ఉలవపాడు : 42రోజులుగా అంగన్వాడీల సమ్మె తో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చినందుకు సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్ అన్నారు.అంగన్వాడీల సమ్మె విజయవంతమైన నేపథ్యంలో ఇక్కడ జరిగిన అంగన్వాడీల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రాజెక్ట్ లీడర్ ఇందిరావతి, సిఐటియు ఉలవపాడు,గుడ్లూరు, లింగ సముద్రం మండలఅధ్యక్షులు వాకాలతా రెడ్డి,ఎస్.కె. పద్మజ,బి మార్తమ్మ,సెక్టార్ లీడర్లు,సి. హెచ్ పద్మజ,యం. పద్మ, ప్రసన్న ,పి.రమణ,పి. తిరుపతమ్మ,గీత,డి. రమాదేవి,సి. హెచ్.రమాదేవి,ఎస్. కె. అమిరున్నిసా, కత్తి బుజ్జమ్మ, పోలమ్మ,బి.వరలక్ష్మి,జెట్టి వసంత, సుమ,లక్ష్మి ఉన్నారు.



ఉలవపాడులో..

28న 'యుఇసిడబ్ల్యుయు' రాష్ట్ర మహాసభ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 28న నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఈ మహాసభలకు జాతీయ నాయకులు ఎస్.రాజేంద్రన్, సిఐటియు రాష్ట్రఅధ్యక్ష, కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్ , నరసింగరావు, రాష్ట్ర జెఎసి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. గడిచిన 20 ఏళ్లుగా సంస్థలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల అందరినీ సంస్థలో విలీనం చేసుకొని రెగ్యులర్ చేయాలన్న ప్రధాన డిమాండ్‌మీద మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థలో గడిచిన కొన్ని సంవత్సరాలుగా వాచ్‌మెన్‌లుగా, షిఫ్ట ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి, నూతనంగా చేరిన వారికి పాతవారితో సమానంగా వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుమన్ మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చే విధమైన ప్రణాళిక రచన, ఉద్యమ రూపకల్పన ఈ మహాసభల్లో చేయనున్నట్లు తెలిపారు. నగర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె ఆరీఫ్, కోశాధికారి మౌలా, శ్రీను, మహేష్, మురళీ, రమేష్, రమణ, రవి, సురేంద్ర పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు కోరుతూ

28న రాజమండ్రిలో సభ : యుటిఎఫ్



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

నెల్లూరు : పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదిన రాజమండ్రిలో నిర్వహించ తలపెట్టి సభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ నేతలు పేర్కొన్నారు. మంగళవారం ఆ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజ మండ్రిలో నిర్వహి స్తున్న నిరసన సభకు అన్ని రాజకీయ పార్టీలు హాజరై వారి స్పష్టం చేయాలని కోరారు. ఈ సభలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆర్థిక సంబంధమైన బకాయిలను విడుదల చేయాలని రెండో విడత పోరాట కార్యక్రమంలో ఈనెల 24వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్ట నున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయని పక్షంలో ఈనెల 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం నిమిత్తం 25నకమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి. చలపతి శర్మ మాట్లాడుతూ 30 శాతం ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, పిఆర్సి విధివిధానాలను రూపొందించాలని,పిఎఫ్, ఏపిజిఎల్ఐ, రుణాలు , డిఎ అరియర్స్,పిఆర్‌సి అరియర్స్ మొత్తం 18 వేల కోట్ల పైబడి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య,,కోశాధికారి ఏ. మురళీధరారావు, జిల్లా కార్యదర్శులు ఎన్. సురేంద్రబాబు,కె. నాగిరెడ్డి, ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్‌కె రియాజ్ అహ్మద్, పాల్గొన్నారు.

కార్మికోద్యమ నేత మురళీకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్మికోద్యమ నాయకుడు స్వయంపాకుల మురళీకృష్ణ 7వ వర్ధంతి నిర్వహించారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. స్వయంపాకుల మురళీకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. స్వయంపాకుల మురళీకృష్ణ నగరంలో ట్రేడ్ యూనియన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు విజయవంతంగా నిర్వహించి, కార్మిక చట్టాల అమలు చేయిం చడంలో కీలక భూమికను పోషించారన్నారు. అటువంటి వ్యక్తి ఆశయ సాధనకు తమ శక్తి వంచన లేకుండా పోరాటాలు చేస్తామన్నారు. సిపిఎం జిల్లా నాయకులు మస్తాన్ బీ, రెహానా బేగం, నగర నాయకులు సూర్యనారాయణ, బీపీ నరసింహ, మూలం ప్రసాద్, పద్మ, అత్తిమూరు శ్రీనివాసులు,సుబ్బమ్మ, సంపూర్ణమ్మ, ఏమేలు పాల్గొన్నారు.




మురళీకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్లోని 44 మంది విద్యార్థులు జాతీయ స్థాయి లో నిర్వహించిన ఒలింపియాడ్ లెవల్ -2(నాలెడ్జి అసెస్మెంట్ టెస్ట్)పరీక్షల్లో ఉత్తీ ర్ణులైనట్లు ప్రిన్సిపల్ బి .సురేష్ తెలిపారు. వీరిలో నలుగురు విద్యార్థులు 8వ తరగతి విద్యార్థి జి.బాలాజి శివ విగ్నేష్ రూ 1000,8వ తరగతి విద్యార్థిని ఎస్‌డి.అఫ్రా రూ1000 7వ తరగతి విద్యార్థి కె.రిషికేశ్ రూ.1000 6వ తరగతి విద్యార్థి బి.వి.ఆర్ వైష్ణవ్ రూ1000 నగదు బహుమతి , గోల్డ్ మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. మిగిలిన వారు గోల్డ్ మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్స్ పొందారు. బహుమతులు పొందిన విద్యార్థులను అనిల్ కుమార్ , కో ఆర్డినేటర్ శ్రీనివాసులు,ప్రిన్సిపల్ బి.సురేష్ గారు, డీన్ జి.బ్రహ్మయ్య , ఇన్‌ఛార్జి రవి , ఉపాధ్యాయులు అభినందించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎంఎల్‌ఏ మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరిం చారు. 2024 జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల స్లోగన్ ను "రహదారి భద్రత - మనందరి బాధ్యత " గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. ఈ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 20 వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు జరుగుతాయని కందుకూరు మోటారు వాహన ముల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.



అన్ ఎయిడెడ్

డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ నిరసన

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద అన్ ఎయిడెడ్, డిగ్రీ అండ్ పి. జి కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో బిసిఎ, బిబిఎ కోర్సుల నిర్వహణ విషయంలో ఎపిసిటిఇ తీసుకొచ్చిన నిబంధనలను వ్యతిరేకిస్తూ అసోసియేషన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లికి వినతిపత్రం అందజేవారు. నూతన నిబంధనలు రద్దు చేసేలా ప్రతిపాదనలు పంపాలని ఆమెను కోరారు. అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఆర్ వి కష్ణారెడ్డి బిసిఎ, బిబిఎ కోర్సుల నిర్వహణ విషయంలో తీసుకొచ్చిన నిబంధనలు ప్రయివేటు డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశ ముందని ఆందోళన వ్యక్తం చేశారు. అడ్మిషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు వ్యతిరేకంగా ఎపిసిటిఇ తెచ్చిన నిబంధనలు సరికా దన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ చౌదరి , సెక్రెటరీ మనోహర్ రెడ్డి ,సభ్యులు , వెంకటరెడ్డి,శివ సాకేత్, వివిధ కళాశాలల కరెస్పాండెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.



శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రణాళికలు సిద్ధం

ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : రానున్న ఎన్నికలను శాంతి యుతంగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోని ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి పోలీసు శాఖ పేరు ప్రతిష్టలకు బంగం వాటిల్లకుండా వ్యవహరించాలని పోలీసు సిబ్బందికి ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి సూచనలు చేశారు. మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో ఆయా పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ, గ్రామసభలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రజలు పోలీసుల మధ్య ఒక అవినాభావ సంబంధాన్ని మెరుగుపరుచుకోవాలి. ముందస్తు సమాచారం సేకరించాలని కోరారు. ముఖ్యంగా ట్రబుల్ మాంగర్స్, రౌడీషటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, అక్రమ రవాణాను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు పగలు/రాత్రి బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పండుగలా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు , నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా లోకేష్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో యువతకు ఐకాన్ గా నిలి చారన్నారు. యువగళం పేరుతో ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర, రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

15 మందికి తోపుడు బండ్లు అందజేత

నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు ఆర్థిక సహకారంతో 15 మంది చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కందుకూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 150 మంది కి పైగా రోగులు, ఆసుపత్రి సిబ్బందికి ఇంటూరి నాగేశ్వరరావు పండ్లు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిది బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యభాగ కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తన్నీరు ఏడుకొండలు

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నారా లోకేష్ జన్మదిన వేడుకల సందరభంగా కందుకూరు నియోజకవర్గంలో టిడిపి నాయకురాలు ఉన్నం నళినీ దేవి పారిశుధ్య కార్మికుల కు మంగళవారం వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఉన్నం నళినీ దేవి మాట్లాడుతూ రాష్ట్రం లో నగర పంచాయతీ మున్సిపాలిటీలలో ఎన్నో రోజులుగా సమస్యలు ఎదుర్కొంటున్న పారిశుధ్య కార్మికుల కు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఉన్నం నళినీ దేవి తో పాటు తేదేపా రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ , తేదే పా టౌన్ అధ్యక్షుడు దామ మల్లేశ్వర రావు , బడేవారిపలెం మాజీ ఎంపీటీసీ పొడపాటి నరసి ంహం , టిడిపి సీనియర్ నాయకుడు పొడపాటి రాములు పాల్గొన్నారు.



కందుకూరులో..

పొదలకూరు : పొదలకూరులో మంగళవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి మండల నాయకులు, తెలుగుయువత నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకాణి రమణారెడ్డి కాలనీ నుంచి టిడిపి కార్యాలయం వరకు బైక్ల తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయం లో భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడారు. నారా లోకేష్ యూత్ ఐకాన్ అని అన్నారు టిడిపి మండల అధ్యక్షులు టీ .మస్తాన్ బాబు, బి. మల్లికార్జున నాయుడు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక

కందుకూరు : మార్కండేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ నీ మంగళవారం ఎనుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ఆకురాతి బలరామకష్ణ, ఉపాధ్యక్షుడుగా కవర్తపు సాంబశివరావు ,సెక్రెటరీగా పొట్టేటి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీగా జొన్నాదుల రాఘవయ్య , కోశాధికారిగా చంద్రమౌళి నియ మితులయ్యారు. ఎన్నికల అధికారిగా కందులు ఉమామహేశ్వరరావు వ్యవహరించారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో

'టిఆర్ఆర్' విద్యార్థి ప్రతిభ

కందుకూరు : కాకినాడ జిల్లా పిఠాపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ పోటీలను రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించారు. ఈ పోటీలలో కళాశాల బిఎ మూడవ సంవత్సరం. విద్యార్థి కె. రాజేంద్ర సిల్వర్ మెడల్ సాధించాడు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ పి రాజగోపాల్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సిహెచ్ శంకర రావు, కళాశాల ఫిజికల్ డైరక్టర్ కెఆర్ కరుణ కుమార్ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

ముగిసిన తైక్వాండో పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : ,క్యాడెట్ జూనియర్ అండ్ సీనియర్ బాలికల తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 20, 21వ తేదీల్లో నంద్యాలలోని పద్మావతి ఇండోర్ స్టేడియంలో జరిగాయి. ఈ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో జిల్లాకు చెందినటువంటి క్రీడాకారులు ప్రతిభ కనపరిచారు. 9 బంగారు పథకాలు,11 సిల్వర్ పథకాలు, 8 కాంస్య పథకాలు సాధించారని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె అబ్దుల్ సలాం తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన క్రీడా కారులు ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్ జిల్లాలో జరిగే జాతీయని ఈ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్యాడెట్ జూనియర్ సీనియర్ విభాగంలో బంగారు పథకం సిల్వర్ పథకం సాధించిన క్రీడాకారులు వచ్చే నెలలో పాండిచ్చేరిలో జరిగే ఖేలో ఇండియా గేమ్స్‌లో పాల్గొంటారని తెలిపారు. పాల్గొంటారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా అధ్యక్షులు ఉన్నం వీరాస్వామి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలలో జిల్లా నుండి వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సలావుద్దీన్, జే .ముఖేష్ కుమార్,పి ప్రశాంత్ బాబు,సిహెచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.రెఫ్రీలుగాఎస్కే మసూద్ బాషా వ్యవహరించారు.

'బిటిఎ' దశలవారీ పోరాటం

నెల్లూరు : దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు ,ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ బిటిఎ దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టింది .ఇందులో భాగంగా మంగళవారం మండల స్థాయిలో ఎంఈఓ ఎంఆర్‌ఓలను కలిసి వినతిపత్రం సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. నేడు డివిజన్ స్థాయిలో నిరసన కార్యక్రమం ఉంటుందని బిటిఎ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు మాస ప్రసాద్ తెలిపారు.

'పది' విద్యార్థులకు సూచనలు

ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఇన్ క్యాడర్ ఆఫ్ గవర్నర్ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డి. దేవానంద్ రెడ్డి మంగళవారం సాయి హై స్కూల్ ను సందర్శించారు. ఆయన ఎస్ఎస్సి 2023 - 24 సంవత్సరంలో శ్రీ సాయి హై స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాలు చెందకుండా పరీక్షలు రాయాలని సూచిం చారు. ఆయన వెంట వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరం జాలి రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కేశపురం వెంకట శేషమ్మ, ప్రిన్సిపాల్ మౌనిక, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

473 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని పొట్లూరుఋఎ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 473 మందియితీ వైద్యాదికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా చేశారు. డాక్టర్ భార్గవ, జనరల్ మెడిసిన్ డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హర్షవర్ధన్ రావు ,కంటి విభాగం వైద్యులు స్వరాజ్ వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో ఉన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి పురస్కరించుకుని మంగళవారం ఉదయం 9:30కు నేతాజీ విద్యా సంస్థల చైర్మన్ ఎం.వి నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 800 మంది విద్యార్థులు విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. నగరం మినీ బైపాస్ రోడ్డులోని నేతాజీ విగ్రహానికి నెల్లూరు నగర అదనపు శ్రీనివాసులు రెడ్డి, బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ వీరా నాయక్‌తో కలిసి నేతాజీ సుబ్బారెడ్డి పూలమాలతో వందనం సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్‌పి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 30 ఏళ్లపాటు పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన ఆయన అందరికీ స్ఫూర్తిదాయకుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పాఠశాల విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న సుబ్బారెడ్డి అభినం దనీయులని తెలిపారు. నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత 36 ఏళ్ల నుంచి నేతాజీ జయంతిని తమ పాఠశాల విద్యార్థులతో నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యా ర్థులు దేశ నాయకులు వేషధారణలో భారీ లారీ నిర్వహించి ఆకట్టుకున్నారు. డైరెక్టర్ డాక్టర్ సుబ్రం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ డిపార్ట్మెంట్ వారిని ఆహ్వానించి నేతాజీ విగ్రహానికి పూలమాలతో వందన సమర్పణ జరపడం ఆనవాయితీగా వస్తుం దన్నారు. ఎం బాల రామయ్య నాయుడు జి లక్ష్మణ్ కుమార్ రెడ్డి మెట్టు సుధాకర్ రెడ్డి చంద్రపాల్ సింగ్ మదన్మోహన్ ఎన్ రమణ వి వెంకటరెడ్డి సంఘమిత్ర స్కూల్ కె రవీందర్ రెడ్డి నేతాజీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీమతి వేదవతి సుబ్బారెడ్డి పాఠశాల సీనియర్ డైరెక్టర్ శ్రీ నరేందర్ రెడ్డి డైరెక్టర్ సుబ్రామ్ డాక్టర్ అలేఖ్య పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ .వి .ఎల్. నరసింహారావు ప్రిన్సిపాల్ సుధా వైస్ ప్రిన్సిపాల్ కె .స్పందన ఏవో ఆర్. చెంచయ్య ఉన్నారు.



బిసిల ద్రోహి జగన్ : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : బిసిల ద్రోహి సిఎం జగన్మోహన్‌రెడ్డి అని పలవురు బీసీ నేతలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు.టిడిపి పిలుపు మేరకు కందు కూరులోని పార్టీ కార్యాలయంలో జయహో బీసీ కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు పలువురు నేతలు హాజరై వైసిపి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కందుకూరు పట్టణ కందుకూరు మండల పరిధిలోని బిసి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఈ ప్రభుత్వంలో తాము పడుతున్న కష్టాలు, ఎదురవుతున్న అవ మానాలను, ఆవేదనను పంచుకున్నారు. నాగేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ ఆప్కో చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, ముదిరాజ్ సాధికారికత కన్వీనర్ పి ఎల్ రావు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి

పునరావాస కార్యక్రమాలు వేగవంతం : కలెక్టర్

నెల్లూరు : రామాయపట్నం పోర్టు నిర్వాసితుల కోసం ఇంకా చేపట్టాల్సిన పునరావాస కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పోర్టు అధికారులను ఆదేశించారు. మంగళవారం శంకరన్ హాలులో పోర్ట్ ఎమ్‌డి, కందుకూరు సబ్ కలెక్టర్, పోర్టు అధికారులతో పునరావాస కార్యక్రమాలు, భూసేకరణ ఇండస్ట్రియల్ హబ్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష చేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, మేరీ టైం బోర్డు అధికారులు ఐవీ రెడ్డి, పద్మావతి, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల విజయోత్సవ సంబరాలు


సంబరాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



మాట్లాడుతున్న మంగళ పుల్లయ్య

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీల ఐక్యమత్యంతోనే విజయం సాధించినట్లు జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలించడంతో ఇందుకూరుపేట ప్రాజెక్టు పరిధిలోని ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట మండలాలలోని అంగన్‌వాడీలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసుకుని వారి ఆనందాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ గత 42 రోజుల నుంచి అంగన్‌వాడీలు అలుపెరగక ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, ప్రభుత్వం దిగివచ్చి అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు నెరవేర్చడంతో సమ్మె విరమించి అంగన్‌వాడీలందరూ విధుల్లోకి హాజరయ్యారన్నారు. ఇదిపూర్తిగా అంగన్‌వాడీల పోరాటాల ఫలితంగానే విజయం సాధించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీల సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో 42 రోజులపాటు అనేక ఆటుపోట్లకు ఓర్చి సమ్మె నిర్వహించారన్నారు. అంతిమంగా అంగన్‌వాడీల న్యాయమైన కోరికలు నెరవేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మాదాలపోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్.కె.దావూద్, మన్సూర్, గడ్డం అంకయ్య, వేగూరు వెంకయ్య, దయాసాగర్, అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాట పటిమ మరువలేనిది

ప్రజాశక్తి-అనంతసాగరం : తమ సమస్యలను పరిష్కరించాలని 42 రోజులు పాటు రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం చేసి విజయం సాధించిన అంగన్‌వాడీల పోరాట పటిమ మరువలేనిదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు అంగన్‌వాడీలకు సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక, ప్రజాసంఘాలు అభినందనలు తెలియజేశాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సిఐటియు అండతో అంగన్‌వాడీ వర్కర్లు ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేశారని, మొండి ప్రభుత్వాన్ని మెడలు వంచి తమ హక్కులు సాధించుకున్నారన్నారు. అంగన్‌వాడీల పోరాట పటిమ ప్రజా సంఘాల్లో చిరస్థాయిగా గుర్తుండి పోతుందన్నారు. ప్రభుత్వం పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ఎక్కడ తగ్గకుండా బెదరకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పలు సంఘాలు ఈ ఉద్యమానికి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలుకపార్టీ యూనియన్ నాయకులతో చర్చలు జరిపినా విఫలం కావడంతో మొక్కవోని దీక్షతో పోరాటం చేశారన్నారు. రా సమ్మె రోజుల్లో కార్మిక వర్గం వారి హక్కుల సంక్షేమం కోసం సిఐటియు చేసే పోరాటంలో కార్మికులందరూ చైతన్య వంతులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి మాలి వెంగయ్య, సిఐటియు మండల కార్యదర్శి షేక్.అస్లాం బాషా, జనవిజ్ఞానవేదిక నాయకులు గాడి సుధాకర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఉద్యమాభినందనలు : ఉమెన్స్ ఫోర్స్

ప్రజాశక్తి-కావలి : గత 42 రోజులుగా 11 డిమాండ్లపై నిరవధిక సమ్మె చేసి, వివిధ రూపాల్లో నిరసనలు తెల్పి అకుంఠిత దీక్షతో సమ్మె చేసి తమ 11 డిమాండ్లను సాధించుకున్న ' అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు కావలి ఉమెన్ ఫోర్స్ ఉద్యమాభినందనలు తెలిపారు. హక్కుల సాధనకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును సద్వినియోగం చేసుకుని, పట్టుదల దీక్షలతోపాటు సాహసం చూపిన అంగన్‌వాడీలు మహిళా ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారన్నారు. ఇలాగే ఏ మహిళకు సమస్య వచ్చినా అవసరమైనప్పుడు మహిళా హక్కులను సాధించుకొనడానికి, బాధిత మహిళలకు న్యాయం జరిగేదాకా ప్రజాతంత్ర, మహిళా సంఘాలు చేసే న్యాయపోరాటాలకు తమ మద్దతునిచ్చే దిశగా అంగన్‌వాడీలు ఉండాలన్నారు. ఎస్మా ప్రయోగించినా భయపడక, ప్రభుత్వ అణచివేత చర్యలకు అదరక బెదరక ఉద్యమాన్ని సఫలం చేసుకున్న అంగన్‌వాడీ సోదరీమణులకు కావలి ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద, ఎస్.ప్రభావతి, కె.నాగమణి, యశోద, సుజాత, ఫాతిమా, నూర్జహాన్ అభినందలు తెలిపారు.



కావలిలో అంగన్‌వాడీల విజయోత్సవ ర్యాలీ

సమ్మె విరమించిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 42 రోజులకు చేరడంతో వారి డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆమోదించడంతో మంగళవారం సమ్మెను విరమించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్లను నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నందున నిరవధిక సమ్మెకు దిగిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ఉపయోగించినా, బెదిరింపులకు గురిచేసినా, ఎస్మా చట్టాలను వారిపై ప్రయోగించినా ఎక్కడా ఉద్యమంలో భయపడకుండా అంగన్‌వాడీలు ఉద్యమాన్ని 42 రోజులు తీవ్రస్థాయికి తీసుకెళ్లడంతో, రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పది డిమాండ్లను పరిష్కరించడం, మరో వేతనాల డిమాండ్‌ను జూన్‌లో పెంచుతామని రాత పూర్వకంగా హామీ ఇస్తానడంతో సమ్మెను విరమింపజేశారు. ప్రభుత్వం అంగనవాడీలను ఎన్ని ఇబ్బందులు పెట్టిన వారి పోరాటం చాలా గొప్పదని ప్రభుత్వం వీరికి ఇచ్చిన హామీలన్నిటినీ అమలు పరచాలని పరిష్కరించకుండా కాలయాపన చేస్తే మళ్లీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల శిబిరం నుండి ప్రదర్శనగా బయల్దేరి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి మధుసూదన్ రావు, పి.తిరుపాలు, సిఐటియు నాయకులు నరహరి, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, అంగన్‌వాడీ నాయకులు రఘు రామమ్మ, సుభాషిణి, విజయలత, వజ్రమ్మ ,పి సౌజన్య ,కళావతి, జయంతి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆఫీసుకెళ్లి అందరూ జాయినింగ్ రిపోర్ట్‌లు అందజేశారు.


నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీల చేపడుతున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలీకృతమవడంతో సిఐటియు కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురొచ్చిన అంగన్‌వాడీలు తమ సమస్యపై ఐక్యతతో నిలబడి సమస్యలను పరిష్కరించుకోవడం సంతోషకరమన్నారు. అలాగే అంగన్‌వాడీ చేపట్టిన సమ్మె నాటి నుండి ఏడు నెలల గర్భవతి అయిన కాకు కళ్యాణి సమ్మెలో పాల్గొనడంపై ఆమెకు అంగన్‌వాడీ కార్యకర్తలు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, సిఐటియు నాయకులు కోడే రమణయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య' విద్యార్థి కృష్ణవంశీ ఎంపిక



ప్రజాశక్తి-కావలి : కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎమ్.కృష్ణవంశీ ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంపునకు ఎంపికవడంతో కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. 25వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఈ ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్, క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ ద్వారా చేపడుతున్నామని తద్వారా విద్యార్థులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురికాకుండా సామాజిక సేవతో పాటు మానసికంగా దృఢంగా మార్చడానికి స్పోర్ట్స్‌లో కూడా విద్యార్థులని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, కళాశాల ప్రిన్సిపాల్స్ పి.వి.రావు, డాక్టర్.రవికాంత్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయి తేజ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పుష్పగుచ్ఛంతో వంశీకృష్ణను అభినందించారు.

నిత్యావసర వస్తువులు అందజేత

ప్రజాశక్తి-కావలి : హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మీసాల రమణమ్మ అనే వికలాంగురాలికి బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు నూతన, దుస్తులు స్థానిక వాయినందన ప్రెస్‌వీధిలోని బాధితురాలి ఇంట్లో సంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ సభ్యులు అంచిపాక. హాజరత్తయ్య, షేక్.చాన్‌బాషా, జాగర్లమూడి. సాయిశివ, దాత కొనికి.శ్రీకాంత్, మీసాల.పిచ్చమ్మ పాల్గొన్నారు.

మేజిస్ట్రేట్ విక్రమసిన్హాకు సత్కారం



ప్రజాశక్తి-కావలి : కావలి ఎ.జె.ఎఫ్.ఎం. కోర్టుకు నూతనంగా అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బాధ్యతలు సోమవారం తీసుకున్న జి.విక్రమసిన్హాను కావలిలో ప్రముఖ న్యాయవాది. మాజీ ఎ.జి.పి. పొట్లూరు శ్రీనివాసులు అయన ఛాంబర్‌లో కలిసి సత్కరించారు. శాలువాకప్పి, పూలబొకే అందజేసి, కావలి కోర్టుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎజెఎఫ్‌ఎం కోర్టులో అనేక కేసులు పెండింగ్, అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదులు రాఘవరావు, జోసెఫ్, కోమలి, అలేఖ్య, సిబ్బంది విజయకుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

ఫార్మింగ్ సర్టిఫికెట్‌పై అవగాహన



ప్రజాశక్తి-ఉదయగిరి : రెండు మండలాల్లో నేచురల్ ఫార్మింగ్ సర్టిఫికెట్ మంజూరుపై జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ డి.మాలకొండయ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక బిట్-2 రైతు భరోసా కేంద్రంలో ఉదయగిరి, వింజమూరు మండలాల ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జులకు ప్రాజెక్ట్ మేనేజర్ డి.మాలకొండయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా మార్కెటింగ్ జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ కె.కోటి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అంజనేయులు నాయక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలోకి ఎక్కువ మంది రైతులు వచ్చేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ అధికారి ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్స్ మల్లెల సురేష్, జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ఎన్‌ఎఫ్‌ఏ చంద్ర, విజయ్, ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

28లోపు సర్వే పూర్తి చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : కులగణన సర్వే 28వ తేదీ లోపల నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఎంఇఓ తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం వెంగళరావు నగర్ తిరుమలాపురం పంచాయతీలలో కులగణన సర్వేపై స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన తిరుమలాపురం పంచాయతీలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో కులగణన సర్వేపై సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం: కులగణన సర్వేను ప్రణాళికాబద్ధంగా సద్వినియోగం చేసుకొని వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను నమోదు చేయించుకోవాలని ఎంపీడీఓ పి.సుబ్రమణ్యం సూచించారు. మండలంలోని యర్రబల్లపాలెం గిరిజన కాలనీలో జరుగుతున్న కులగణన సర్వేను మంగళవారం ఆయన పరిశీలించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి వర్ల శ్రీనయ్య, విఆర్ఒ వెంకట్రావు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

ప్రజాశక్తి-కొండాపురం: ఉపాధ్యాయుని దాతృత్వంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. మండలంలోని గొండవరం జెడిపి హైస్కూలు విద్యార్థులు రగ్బీ క్రీడలో జాతీయ స్థాయిలో పాల్గొనడంతోపాటు ఇతర క్రీడల్లోనూ జిల్లా రాష్ట్ర స్థాయిలో పాల్గొని ఉన్నారు. వీరందరికీ ఆ పాఠశాల హిందీ పండిట్ జి. నాగ భూషణం క్రీడా దుస్తుల వితరణ జరిపారు. పీటీ పాఠశాల హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు మంగళవారం విద్యార్థులకు అందజేశారు. పిడీ శివనాగబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కట్టా సురేష్, శ్యామ్ కుంజేటి సురేష్, మల్లికార్జునరావు, కుసుమ, హజరత్, అయ్యా మాధవి, హసీనా, హుస్సేన్ పాల్గొన్నారు.

నేతాజీకి నివాళులు

ప్రజాశక్తి-కావలి : స్వాతంత్య్ర సమరయోధుడు త్యాగశీలి సుభాష్ చంద్రబోస్ యువతరానికి ఆదర్శప్రాయుడని, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలో మునుసూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత, యానాది సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్వాతంత్య్ర సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను స్థానిక ఎస్‌సి కాలనీ పాఠశాలలో స్థానిక గ్రంథాలయ బాంధవగిరి నారాయణాచార్యుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహబూబ్ బాషా, ఐఆఐటీ బాలభారతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొండాపురం : ఎస్‌వి గ్రూప్ విద్యాసంస్థల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వర్క్‌షాప్‌లో మంగళవారం స్వాతంత్య్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతిని ఘనంగా పురస్కరించుకొని నేతాజీ చిత్రపటానికి ఘనంగా పుష్పాలతో నివాళులు అర్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేతాజీ సేవలను మిక్కిలిగా కొనియాడారు.

న్యాయ విజ్ఞాన వేదిక



ప్రజాశక్తి-కోవూరు: హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవనీయులైన డాక్టర్ సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులైన కె.వాణి ఆధ్వర్యంలో మంగళవారం పడుగుపాడు జ్యూట్ మిల్లులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులైన కె.వాణి మాట్లాడుతూ అక్కడ పనిచేస్తున్న వర్కర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ పి.అనిల్, జి.రమేష్, బిట్ర ఓనర్ డి.శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

టిడిపి విజయం తథ్యం



ప్రజాశక్తి-వరికుంటపాడు : జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చండ్ర మధుసూదన్ రావు అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా వరికుంటపాడు టిడిపి కార్యాలయంలో మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అరాచకాలతో విసుగెత్తి ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. తోటలచెరువుపల్లి గ్రామంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి విషెస్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు చంద్ర, ఉమామహేశ్వరావు, ముణ్ణే లక్ష్మీనారాయణ, నాయకులు గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు




ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని వింజమూరు మండలం బొమ్మలచెరువులోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 3వేలమంది యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా 150మంది వివిధ ఆటల పోటీల్లో పాల్గొన్నాయి. వీరందరికీ లోకేష్ జన్మదిన సందర్భంగా బహుమతులు అందజేశారు. భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి యువనేత నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ చింతనబోయన బయన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో నారా లోకేష్ బాబు నూతన చరిత్ర లిఖించారని, అడుగడుగునా ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రజలతో మమేకంతో తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, విద్యార్థి సంఘ నాయకులు శివకృష్ణ, మా భాషా, ఖాన్ స్సా, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో టిడిపి శ్రేణులు, అభిమానులు భారీగా సంబరాలు నిర్వహించారు. మంగళవారం. పట్టణంలోని బిఎస్ఆర్ సెంటర్‌లో భారీగా అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమం పాల్గొని నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంతోషంతో బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ టిడిపిలో క్రియాశీలకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర పార్టీ బలోపేతానికి కార్యకర్తల మనోధైర్యానికి దోహదపడిందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు సుంకర పించరయ్య చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కౌన్సిలర్ గౌస్ బాషా, బుజ్జిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్, నారాయణ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.




ఎంఎల్ఎను కలిసిన ఎంపి

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని బ్రాహ్మనపల్లిలోని ఆయన నివాసంలో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రస్తుత రాజకీయ అంశాల గురించి వారు ముచ్చటించుకున్నారు. గతంలో మంత్రి గౌతమ్‌రెడ్డితో తనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా ఎంపి గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇదే సంక్షేమ పాలన కొన సాగేలా అందరం సమిష్టిగా కృషి చేద్దామ న్నారు. నియోజకవర్గ సమన్వయకర్త తనయుడు అభినయ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి ఉన్నారు.

మార్పును చూసి ఆశీర్వదించండి : మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : గడప దాటకుండా ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచివాలయం, వలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి గ్రామ స్వపరిపాలనతో మార్పు శ్రీకారం చుట్టారని, గ్రామంలోనే సమస్యల పరిష్కారానికి గ్రామంలోనే ఏర్పాటు చేసిన ఇలాంటి వ్యవస్థలతో మార్పుకు శ్రీకారం చుట్టారని, అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకునేందుకు ప్రజలు ఆశీర్వదించాలని ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు వెంకట్రావుపల్లిలో మంగళవారం విజయీభవ యాత్రను కొనసాగించారు. వార్డుకు విచ్చేసిన ఎంఎల్ఏ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇస్తూ దీవించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయం, దర్గాలలో ఎంఎల్ఏ మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో పర్యటించిన ఎంఎల్ఏ మేకపాటి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి.. ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అంటూ ఆరా తీస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలంటూ ప్రజలను కోరుతూ యాత్రను కొనసాగించారు. అనంతరం ప్రచారరథంపై నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరీ సంక్షేమం కోసం, వారిని పేదరికం నుండి దూరం చేసే లక్ష్యంతో పనిచేశారని, ప్రతి గ్రామంలో స్వపరిపాలనకు నాందిపలుకుతూ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించార న్నారు. గత ప్రభుత్వం అమరావతి ఒక్క ప్రాంతాన్నే అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రజలందరీ సంక్షేమాన్ని మరిచిపోయారని, రైతుల వద్ద నుండి 30వేల ఎకరాల భూములు తీసుకున్నారని, వారి పార్టీ నేతలే 10వేల ఎకరాలు స్వంతంగా ఉంచుకుని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు రూ.5లక్షలు కోట్లు అవసరమంటూ తిరిగారన్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన అనంతరం సచివాలయం లోనే సమస్య నమోదు పుస్తకాన్ని ఏర్పాటు చేసి సచివాలయం పరిధిలో సమస్యలను పరిష్కరించేలా చేశామన్నారు. వెంకట్రావుపల్లి సచివాలయం పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.40లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగిందని, సిసిరోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ ప్రాంత ప్రజలు కోరిన మేరకు మిగిలి ఉన్న సిసిరోడ్లు, సైడ్ డ్రెయిన్లు, ఆర్ఒ వాటర్ ప్లాంట్లు, శ్మశనానికి దారి తదితర వసతులు ఏర్పాటు చేస్తామని, ప్రతి ప్రాంతానికి మేనిఫెస్టోను ఏర్పాటు చేసి భవిష్యత్తులో చేసే పనులను మీకు చెప్పే చేస్తానని ఎంఎల్ఏ మేకపాటి పేర్కొన్నారు. గడప దాటకుండా సంక్షేమాన్ని అందజేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పాలన తెచ్చిన వలంటీర్ వ్యవస్థ, సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలు ప్రజలందరికీ తెలుసునని, ఆ వ్యవస్థలు ప్రజలం దరికీ ఎంతటి సేవలందిస్తున్నా యని దేశమంతా తెలుసునన్నారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని, ప్రజలే ఆలోచించి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైస్‌చైర్మన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ దగుమాటి శివకోటా రెడ్డి, నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, ఆంద్రా రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ మేకపాటి

పారిశుధ్య పనులు ముమ్మరం

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడులో గ్రామపంచాయతీ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్‌కుమార్ కాలువలో పూడికతీత పనులను ముమ్మరంగా చేపట్టారు. వరికుంటపాడు, ఆంధ్రవారి పల్లి గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే విధంగా పంచాయతీ కార్యదర్శి సమీర్ శర్మ ప్రణాళిక సిద్ధం చేశారన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కొండాపురం: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు కొండాపురం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ మార్నేని ఓంకారం ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజలు పొందిన ఆయన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎంతో బలపడిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యారవ కృష్ణయ్య, పోల్నేని రమేష్, నర్రా చించునాయుడు, నర నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు గద్దె రాగయ్య, కుంకు మోహన్‌రావు, వల్లూరు వెంకటేశ్వర్లు, గొడవలు సర్పంచ్ బద్దిపూడి మాచర్ల, ఉపసర్పంచ్ మణికుమార్, కరేటి మాధవరావు, మండపల్లి మాధవరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెరుకూరి నవీన్, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: మండలం అమరప నాయుడు కండ్రిక గ్రామంలో ఉన్న ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ సీరాజ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రమైన ఎఎస్‌పేటలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ బాబు 40 సంవత్సరాలు పూర్తి చేసుకొని 41వ సంవత్సరం లోనికి అడుగు పెడుతున్న యువనాయకుడి జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో షేక్ ఖాజామియా, హాజరత్తయ్య, పులిమి సుధాకర్ రెడ్డి, వాకిచర్ల వీర ప్రతాప్, అల్లంపాటి వెంకటకృష్ణ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : టిడిపి యువ నాయకులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి యువ నాయకులు నారా లోకేష్ జన్మదినాన్ని పార్టీ శ్రేణులు రాష్ట్రంలో ఘనంగా నిర్వహించా రన్నారు. కార్యక్రమంలో కోట వెంకరెడ్డి, కోదూరు వెంకటేశ్వర్ రెడ్డి, కాండ్ర రఘురా మయ్య, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, లేలపల్లి సుధీర్ బాబు, సన్యాసి శ్రీధర్, సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మాజీ పంచాయతీ రాజ్, ఐటి మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. హ్యాపీ బర్త్‌డే టూ నారా లోకేష్ అన్న అంటూ పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి సుబ్బానాయుడు మాట్లాడుతూ వచ్చే ఏడాది టిడిపి అధికారంలో నారా లోకేష్‌ను మంత్రి పదవిలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, మంచాల ప్రసాద్, శ్రీహరి నాయుడు, జ్యోతి బాబురావు, దేవకుమార్, కుల్లూరు అశ్విని, శ్రీనివాసులు, వలంచర్ల రాజా పాల్గొన్నారు.

క్రమశిక్షణతో వాహనాలు నడపాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ చేయాలని.. క్రమశిక్షణ తప్పితే ప్రమాదాలకు గురవుతారని మీపై ఆధారపడిన కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టపోతారని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ పేర్కొన్నారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా వాహన సామర్థ్య పరీక్ష దవీకరణ కేంద్రం లో పలు రకాల వాహన డ్రైవర్లు, యజమానులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ లేకుండా వాహనాలు రహదారులపై నిర్దిష్ట పార్కింగ్ లేకున్నప్పటికిని ఆపుతు న్నారన్నారు. క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ ఆటో వారికి అవసరమన్నారు. అధిక పరిమితికి మించి ప్రయాణికుల్ని తీసుకువెళ్లడం నిబంధనలకు విరుద్ధ మన్నారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నాలుగు నిమిషాలకు భారత దేశంలో ఒక మరణం సంభవిస్తుం దన్నారు. ప్రమాదాల, మరణాల సంఖ్య గణనీయంగా తగ్గించడానికి కేవలం ప్రభుత్వ శాఖలదే బాధ్యత కాకుండా ప్రతి వాహనదారుడు తమ బాధ్యతను గుర్తెరగాలన్నారు. సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ సమాజాన్ని మన కుటుంబం గా భావించి రహదారిలో ప్రమాదం జరగకుండా సురక్షితంగా డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు సత్వరమే మన బాధ్యతగా స్పందించి 108కు సమాచారం అంది ంచా లన్నారు.కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి కార్తీక్ పవన్ కుమార్, సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్వప్నిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీకి పోటీగా గౌడ్ సభకు వైసీపీ సన్నాహం..?

వెంటపడుతున్న రాజకీయ పార్టీలు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని పేడూరు గ్రామంలో ఈ నెల 21వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగిన వి షయం తెలిసిందే. టీడీపీ నిర్వహించిన సభకు పోటీగా వైసిపి గౌడ్ కు లస్తులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు సిద్ధం అవుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. టీడీపీ నిర్వ హించినట్లు మండల స్థాయిలో కాకుండా సర్వేపల్లి నియోజకవర్గం స్థాయిలో భారీగా గౌడ కుస్తుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టేందుకు వైసిపి రంగం సిద్ధం చేస్తున్నట్లు వినికిడి. నియోజకవర్గంను పక్కన పెడితే ప్రత్యేకించి మండలంలో గౌడ్ సామాజిక వర్గం అధిక శాతం అనేది నిర్వి వాదాంశం. అందుకోసమే ఇతర బీసీ సామాజిక వర్గాలను పక్కన బెట్టి టీడీపీ, వైసీపీలు గౌడ్ కులస్తుల వెనుక పడుతున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ నేపథ్యంలోనే టీడీపీ, వైసీపీలు గౌడ్ కుల స్తులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో రానున్న ఎన్నికల్లో గౌడ్ సామాజిక వర్గంపై టీడీపీ, వైసీపీలు ప్రత్యేక దష్టిని సారిస్తున్నాయి.

ప్రజల సంక్షేమమే ధ్యేయం



పట్టా అందజేస్తున్న మంత్రి కాకాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్రంలో పేద, బడుగు, బల హీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రైతులకు అసైన్మెంట్ భూముల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజక వర్గంలో మొదటి విడతలో 5,445 మందికి 6,615 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతులు సాగు చేసుకుంటున్న భూముల వివరా లను సేకరించి ఇప్పటి వరకు 7,391 ఎకరాల భూ పంపిణీ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. అంతేకాకుండా మరో 1,077 ఎకరాలను పంపిణీ చేసేందుకు భూముల వివరాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం కోసం పంపడం జరిగిందని మంత్రి కాకాణి తెలిపారు. ఇన్‌ఛార్జి మంత్రి ఆ మోదం పొందిన తరువాత దాదాపు 8,400 ఎకరాల భూమిని సర్వేపల్లి నియోజకవర్గంలో పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉప్పల స్వర్ణలత, ఎపి డెయిరీ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ శంకరయ్య గౌడ్, జెడ్‌పిటిసి శేషమ్మ, సచివాల యాల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

చేజర్ల మండలంలో బుధవారం ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి చేపట్టిన విజయాభవ యాత్రలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో చేజర్ల జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. నాయకులు పాల్గొని ఎంఎల్ఎ పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

ఆదరించండి..అభివృద్ధి చేసి చూపిస్తారు..!

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజలకు సేవ చేసేందుకు పొంగూరు నారాయణ రాజకీయాల్లోకి వచ్చారని.. ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపించడంతోపాటు ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తారని డాక్టర్ సింధూర నారాయణ పేర్కొన్నారు. బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... నెల్లూరు నగరం 45వ డివిజన్ వెంకటరామాపురం తదితర ప్రాంతాల్లో టీడీపీ నాయకులతో కలిసి ఆమె పర్యటించారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా...టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని...సింధూర నారాయణ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం...డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి... టీడీపీ ప్రభుత్వంలో నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఏ డివిజన్‌కి వెళ్లినా ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజలందరూ కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలనే ఎదురుచూస్తున్నారన్నారు. టీడీపీ వస్తేనే...అందరి భవిష్యత్తులు బాగు పడుతాయన్నారు. నారాయణ అధికారంలోకి రాగానే... పెండింగ్‌లోని ప్రాజెక్టులు పూర్తి చేసి... నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతారన్నారు. కార్యక్రమంలో 45వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, జనరల్ సెక్రటరీ కష్టారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పుట్ట అజయ్ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఎద్దు మహేష్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత విడుదల కార్యక్రమం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని అధికారులు వీక్షించారు.కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ పొదుపు మహిళా సాధికారత దష్టిలో ఉంచుకొని రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా ముఖ్యమంత్రి చేశారన్నారు. ఈ నాలుగో విడత ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ చేయడం గొప్ప విషయమని తెలిపారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల నాయకులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ సమైక్య అధ్యక్షులు హరిత, భార్గవి, హైమావతి, సాధన, శాంతి,భవాని, శైలమ్మ, సుహాసిని పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

ఉపాధ్యాయుల సర్వీసు ఆర్థిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బహుజన ఉపాధ్యాయుల అసోసియేషన్ బోగోలు మండల అధ్యక్షులు ఆవుల కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సర్వీసు, ఆర్థిక, విద్యకు సంబంధించిన సమస్యలను రాతపూర్వకంగా ప్రభుత్వానికి రాసి జనవరి 21వ తేదీ లోపల సమస్యను పరిష్కరించాలని కోరిన సమస్యను ఇంతవరకు తీర్చినందుకు నిరసనగా బోగోలు మండలం ఉపాధ్యాయుల సంఘం తరపున మండల విద్యాశాఖ అధికారులకు, ఎంపిడిఒకు వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు రవి, కృష్ణ ప్రసాద్, సురేష్, రాజమౌళి, హరికృష్ణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.